

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేటి నుంచి సిపిఐ రాష్ట్ర 3వ మహాసభలు షురూ..

**-నేడు ప్రదర్శన..మధ్యాహ్నం బహిరంగసభ**

**-మేడ్చల్ జిల్లా నుంచి 1500మంది వరకు పాల్గొననున్న సిపిఐ నాయకులు,కార్యకర్తలు**

**-మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి)సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

సిపిఐ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా 4న ఆదివారం శంషాబాద్‌లో జరిగే సిపిఐ ప్రదర్శన, బహిరంగసభకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి సుమారు 1500మంది వరకు సిపిఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొనటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన శామీర్‌పేటలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు జరిగే రాష్ట్ర మహాసభల ప్రదర్శన, బహిరంగసభకు మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని 15మండలాల నుంచి ప్రతి మండలం నుంచి 100మంది చొప్పున సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొనటం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు బహిరంగసభలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండలాల నుంచి వాహనాల్లో బ్యానర్లతో బహిరంగసభకు తరలిరావాలని ఆయన సూచించారు. సిపిఐ నాయ కులతో పాటు రైతులు, కార్మికులు, పేద ప్రజలు పాల్గొనటం జరుగుతుందన్నారు. పేద ప్రజలు, అట్టడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలల్లో చర్చించటం జరుగుతుందని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభలు ఈ నెల 4నుంచి 7వ తేదీ వరకు శంషాబాద్‌లో జరుగుతున్నందున రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి ఎంపికైన 800మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొనటం జరుగుతుందన్నారు. అయితే 4న ప్రదర్శన, బహిరంగ సభ, 5,6,7తేదీలలో రాష్ట్ర మహాసభలు జరుగనున్నట్లు దీనిలో పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలు రాష్ట్ర సిపిఐ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. దీనిలో జాతీయ, రాష్ట్ర సిపిఐ నాయకులు,పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు,జిల్లా కమిటీ కార్యవర్గం, అన్ని మండలాల నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు,కార్మికులు,ప్రజలు వాహనాల్లో విచ్చేసి ప్రదర్శన,బహిరంగసభలో పాల్గొనాలని సాయిలుగౌడ్ కోరారు.

## సత్యనారాయణను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**నాగారం సెప్టెంబర్3,ప్రభాతవార్త :**

పార్టీ అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మాధవరం సత్యనారాయణ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోపికృష్ణ కాలనీలోని నివాసంలో ఉంటున్న మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ,మాజీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎం.సత్యనారాయణ ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న సమాచారం తెలుసుకొని కేంద్రమంత్రి శనివారం వారి ఇంటి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి,బోరంపేట్ మల్లారెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు ,ఉపాధ్యక్షులు ,మేడ్చల్ రూరల్ జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణను పరామర్శిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## కొత్త మార్కెట్ యార్డ్ భూముల సర్వేకు బ్రేక్

**-అధికారులను అడ్డుకున్న గిరిజనులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలోని తాండూరులో కొత్త మార్కెట్ యార్డు కోసం కేటాయించిన భూములు వివాదాస్పదంగా మారాయి.యాలాల మండలం బషీర్ మియా తండా వద్ద 30 ఎకరాల స్థలంలో కొత్తమార్కెట్ యార్డ్ నిర్మాణంకోసం శనివారం అధికారులు సర్వేకోసం వచ్చారు.అయితే 70 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం తమకు పట్టాలు చేసిఇచ్చిందని గిరిజనులు స్పష్టం చేశారు.సర్వేను వారు అడ్డుకున్నారు.జడ్పీటీసీ ధారాసింగ్ గిరిజనుల తరపున అధికారులతో వాగ్వాదానికి దిగారు.మార్కెట్ చైర్మన్ విఠల్‌నాయక్ వారికి ఫోన్లో సముదాయించారు.ఎకరాకు 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.లేదంటే కందనెల్లి గుట్టపై వ్యాపారులు కబ్జాచేసిన భూములను తమ గిరిజనులకు ఇవ్వాలని ధారాసింగ్ సూచించారు.రైతులకు న్యాయం చేస్తామని ఆర్‌డిఓ అశోక్‌కుమార్ హామీ ఇచ్చారు.అయితే సర్వేను తాత్కాలికంగా నిలిపివేశారు.

## గురుకులాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**

**-కలెక్టరేట్‌లో గురుకులాల్లో స్వచ్ఛత,పారిశుధ్య కార్యక్రమాల నిర్వాహణకు పోస్టర్ ఆవిష్కరణ**



స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ నిఖిల



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురుకులాల్లో స్వచ్ఛత,పారిశుధ్య నిర్వాహణకు సంబంధించి పోస్టర్‌ను కలెక్టర్ హరీశ్ ఆవిష్కరించగ, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్, పలువురు సంబంధిత అధికారుల దృశ్యం

### వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో

**వికారాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న గురుకులాల్లో పారిశుద్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 5 నుంచి 11 వరకు నిర్వహించే స్వచ్ఛ గురుకుల కార్యక్రమంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలల్లో పకడ్బంధిగా పారిశుద్య కార్యచరణను అమలు చేయాలని సూచించారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ జిల్లాలోని గురుకులాలలను పూర్తి స్థాయిలో స్వచ్ఛంధంగా ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలని అన్నారు. ఇతర జిల్లాలో నిర్వహిస్తున్న గురుకులాలను జిల్లాకు తరలించేందుకు వీలుగా అన్ని సౌకర్యాలతో కూడిన భవనాలను గుర్తించి మంగళవారం లోపు నివేదికలు అందజేయాలన్నారు. ప్రతి గురుకుల పాఠశాలకు జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి ఒక బృంధంగా ఏర్పాటు అయి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో పారిశుద్య పనులకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ సిబ్బందిని వినియోగించుకోవాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో సైతం ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. అనంతరం గురుకులాల్లో చేపట్టనున్న స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్‌ఓ అశోక్‌కుమార్, ఆర్డీఓ విజయకుమారి, డీఈఓ రేణుకాదేవి, డీటీఓ కోటాజి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్, మైనార్టీ అభివృద్ధి అధికారి సుధారాణి, డీపీఓ మల్లారెడ్డి, డీసీఎస్ఓ రాజేశ్వర్, పౌరసరఫరాల మేనేజర్ విమల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, డిప్యూటీ సీఈఓ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 3, ప్రభాతవార్త : జిల్లాలోని గురుకుల్లాల్లో స్వచ్ఛత, పారిశుద్ధ్యం నిర్వాహణపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ హరీశ్ తన ఛాంబర్‌లో గురుకులాల్లో స్వచ్ఛత,పారిశుద్ధ్యం నిర్వాహణకు సంబంధించి పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ సెప్టెంబరు 5నుంచి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగ అన్ని గురుకులాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగ ప్రత్యేక పారిశుద్య వారోత్సవాలలో భాగంగ మొదటి రోజున 5వ తేదీన చెత్త తొలగింపు, 6న పాఠశాల భవనం, తరగతి, పడక, గదులను శుభ్రం చేయటం, 7న మూత్రశాలలు, నీటిట్యాంకులు శుభ్రం చేయటం, పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోటీ నిర్వహించటం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 8న పాఠశాల కిచెన్, డైనింగ్ ఏరియా పరిసరాల శుభ్రం చేయటం, 9న గురుకుల పరిసరాలలో మొక్కలతో సుందరీకరించటం, 10న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణ, 11న వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ జిల్లాలోని గురుకులాలను పూర్తి స్థాయిలో స్వచ్ఛంగ, ఆకర్షణీయంగ తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్, సంబంధిత రజిని, సుధాకర్, శైలజ, ఎస్సీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సూపరిండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం -మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ నారాయణగార్డెన్స్ లో శనివారం జరిగిన ఆసరా పథకం లబ్దిదారులకు పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి సంబంధించి 579 మందికి కొత్త ఆసరా పథకం కింద పింఛన్లు మంజూరు కాగా వార్డుల వారిగా లబ్దిదారులకు మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌ల చేతుల మీదుగా కార్డులను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆసరా పథకం కింద వృద్దులు, వికలాంగులు, వితంతువు, ఒంటరి మహిళ, గీతకార్మికులు, చేనేత కార్మికులకు నెలకు రూ.2,116ల చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, ముఖ్యమంత్రి సహాయనిధి తదితర పథకాలతో ఎంతోమందికి ప్రయోజనం కల్గుతుందన్నారు. సిఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్.వసంత, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతినర్సింగ్‌రావు, చిల్కూరి హేమలతగోపాల్‌రెడ్డి, బర్ల శశికళ దేవేందర్, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్ మియా, బొట్టు అరుణ, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మైసమ్మగుట్ట డైరక్టర్ కందకట్ల పద్మారెడ్డి, వార్డు ఇంచార్జ్‌లు, వార్డు టిఆర్ఎస్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ నారాయణగార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకి ఆసరా పింఛన్‌కార్డును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## కు.ని ఆపరేషన్ మరణాలపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్

**-కు.ని ఆపరేషన్ మరణాలపై విచారణ చేపట్టిన జాతీయ మహిళా కమిషన్**

**-లావణ్య కుటుంబ సభ్యులకు పరామర్శ**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న జాతీయ మహిళా కమిషన్ సభ్యులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు 25న చేసిన కుటుంబ నియంత్రన ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మరణించిన విషయరం తెలిసిందే. ఈ ఘటనపై జాతీయ మహిళా కమీషన్ సీరియస్ అయ్యింది.కుటుంబ నియంత్రణ మరణాలపై జాతీయ మహిళా కమీషన్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది.శనివారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని మహిళా కమీషన్ సభ్య కార్యదర్శి కుమారి.రీతారాజీవ్‌లోచన్,కౌన్సిలర్ శాలినిసింగ్‌లు సందర్శించారు.ఆసుపత్రిలోని వైద్యులను అడిగి మరణించిన వారి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ మరణాలకు సంబంధించి (ల్యాప్రోస్కోపిక్)తో మరణించార,లేక ఇతర ఇన్ఫెక్షన్‌తో మరణించార అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు.విచారణ అనంతరం పూర్తి నివేధికను జాతీయ మహిళా కమీషన్‌కు అందజేస్తామని చెప్పారు.నివేదిక ఆదారంగా భాద్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జాతీయ మహిళా కమీషన్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని సీతరాంపేట్‌కు చెందిన కు.ని ఆపరేషన్‌తో మరణించిన లావణ్య కుటుంబ సభ్యులను పరామర్శించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటంబాలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని అన్నారు.


## వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు

**- కోకట్ కాగ్నా వాగులో ఏర్పాట్లు పూర్తి**

**- పోలీసు శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్**

**- తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్**

తాండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందకు పోలీసు శాఖ ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు. యాలాల మండలం కోకట్ కాగ్నా వాగులో వినాయకుల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని వెల్లడించారు. వినాయక మండపాల నిర్వాహకులు మధ్యాహ్నం 12గంటల నుండే నిమజ్జనానికి తరలించాలని సూచించారు. శనివారం తాండూరులోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్, హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షణలో 450మంది పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీతో పాటు ముగ్గురు డిఎస్పీలు, 10మంది సీఐలు, 30మంది ఎస్ఐలు, మిగతా కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేకంగా నూతనంగా కానిస్టేబుల్ పరీక్షలు రాసిన అభ్యర్థులతో పాటు ఉత్సవ సమితి ఆద్వర్యంలో వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నిమజ్జన రూట్లలో సీసీ కెమారాలతో నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు మధ్యాహ్నం 12గంటల నుండే వినాయకులను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. నిమజ్జన వేడుకలు ప్రశాతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. నిమజ్జన వేడుకలలో ఎలాంటి అపోహాలను సృష్టించరాదని, ఐక్యమత్యంతో అందరు కలిసి మెలిసి శోభయాత్రలో పాల్గొనాలని సూచించారు. శోభయాత్రను ప్రశాంతంతగా నిర్వహించేందకు పోలీసు శాఖ ఆద్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. నిమజ్జన వేడుకలలో ఏమైనా ఇబ్బందులు జరిగితే పోలీసు సెల్ నం. 8309572353, విద్యుత్ సెల్ నం. 9440819597, మున్సిపల్ సెల్ నం. 9398824423, అగ్నిమాపక సెల్ నం. 8688658516 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగా నిమజ్జన వేడుకలు ప్రశాతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్.

## వంతెన నిర్మాంచాలని గ్రామస్తుల నిరసన దీక్ష పోరు

**-వాగులో నిల్చుని వినూత్న నిరసన -ఎమ్మెల్సీ కసిరెడ్డి హామీతో దీక్ష విరమణ**



నిరసన దీక్షలో కూర్చున్న ఆందోళనకారులు




కత్వ వాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** వంతెన నిర్మాణానికి నిధులు మంజురైన నిర్మాణ పనులు చేపట్టడంలేదని నిరసిస్తూ మేడిగడ్డతండా, దయ్యాల బోడుతండా గ్రామస్థులు నిరసన దీక్ష పోరు చేపట్టారు. పారుతున్న వాగులో నిలుచుని యువకులు, మహిళలు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దీక్ష పోరు నిరసనకారులకు సర్ది చెప్పి వచ్చే మూడు నెలలలోపు నిర్మాణంపై హామి ఇవ్వడంతో ఆంధోళనకారులు నిరసన దీక్షను విరమించారు. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు మండలం మేడిగడ్డతండా, దయ్యాలబోడుతండా గ్రామాల మధ్య ఉన్న కత్వ చెరువు అలుగు పారితే రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో రెండు గ్రామాల ప్రజలతోపాటు సమీప ప్రాంత రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీంతో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి మొరపెట్టుకోగా అందుకు వంతెన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిధులు 3కోట్లు మంజూరు చేసింది. దీంతో టెండర్ ప్రక్రియ పూర్తయి నెలలు గడుస్తున్నా పనులకు మోక్షం లేకపోవడంతో ఆ గ్రామాల యువజన సంఘాల అసహనం వ్యక్తం చేస్తూ ఆంధోళన కార్యక్రమాలు బాటపట్టారు. అందులో భాగంగానే మేడిగడ్డ తండాకు చెందిన ఎస్‌కెటి హనుమాన్ యూత్ అసోసియేషన్, దయ్యాలబోడుతండాకు చెందిన సేవాలాల్ యువసేన యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష పోరును చేపట్టారు. కత్వవాగు వద్ద పారుతున్న నీటిలో నిలుచుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా హైదరాబాద్- శ్రీశైలం రహదారి సమీపంలోని మేడిగడ్డ తండా గేటు సమీపంలో నిరసన దీక్ష పోరు శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని దీక్షకు ఉపకరించారు. గ్రామస్థులు విజయ్‌రాథోడ్,మల్లేశ్‌నాయక్, నరేశ్‌నాయక్,రాజ్‌కుమార్, హేమ, జైరాం, సికిందర్, రాజునాయక్, సురేష్, కృష్ణనాయక్‌లు పూలమాలలు వేసుకుని దీక్షలో కూర్చున్నారు. ఆంధోళనకారులకు పలు వర్గాల నుండి మద్దతు లభించింది. వెంటనే కత్వ వాగు వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు, కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యమే వంతెన నిర్మాణం జాప్యానికి కారణంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘీభావం వ్యక్తం చేసిన వారిలో సుందూరి చంద్రశేఖర్, శ్రీకాంత్‌సింగ్, వరికుప్పల శ్రీనివాస్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్సీ చొరవతో దీక్ష విరమణ....

కత్వ వాగుపై వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ మేడిగడ్డ-దయ్యాలబోడు తండా వాసులు చేపట్టిన నిరసన దీక్ష పోరు శిబిరాన్ని శనివారం అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌తో కలిసి సందర్శించారు. ఆంధోళనకారులను కలుసుకుని సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు గల కారణాలు తెలుసుకుని సంబంధితశాఖ అధికారులు డిఈ, జిల్లా అధికారులు, సదరు కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కత్వవాగును సందర్శించి రెండు గ్రామాలకు ఎదురౌతున్న సమస్యను స్వయంగా పరిశీలించారు. వంతెన నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి ఆంధోళనకారులకు సర్ది చెప్పి స్పష్టమైన హామి ఇచ్చి ఆంధోళనను విరమించేలా సర్ది చెప్పారు. తాత్కాలిక వంతెన లాంటివి ఏర్పాటు చేసి కొంత ఉపసమనం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హామితో సంతృప్తి చెందిన ఆంధోళనకారులు దీక్షను విరమించారు.

## యాచారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో



ఫోటో: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్

**యాచారం,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి దిలీప్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడివో ఛాంబర్‌లో ఎంపిపి, ఎంపిడివో, ఎంపీవోలతో సమావేశమై పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈజిఎస్ పనులను తదితర అంశాల గురించి చర్చించారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, సూపరింటెండెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎక్కువ ధరకు ఎరువులు అమ్మితే చర్యలు

**-మండల వ్యవసాయ అధికారి పద్మావతి**

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్3,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి కోత్తూర్ గ్రామంలో ఉన్న డీలర్‌షాపును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోత్తూర్ గ్రామంలో ఉన్న లక్ష్మి నరసింహ ట్రేడర్స్ డీలర్‌షాపును శనివారం తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.అక్కడ స్టాక్ రిజిస్టర్లను,పురుగుల మందుల వివరాలను పరిశీలించి అనంతరం గడువుదాటిన మందులు ప్రభుత్వ అనుమతి లేకుండా అమ్ముతున్న పురుగులమందులను అమ్మినచో అలాంటి డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమే తెలిపారు.రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వాలని సూచించడం జరిగిందన్నారు.ఏ డీలర్ అయినా అధిక ధరకు ఎరువులు అమ్మినచో అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులు

-25వ డివిజన్‌లో పింఛన్ కార్డులు పంపిణీ చేసిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి



మేడిపల్లి విహారిక కాలనీలతో ఆసరా పింఛన్ కార్డులు అందజేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి

**మేడిపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్ పథకం లబ్ధిదారులకు కొండంత అండగా నిలుస్తోందని పీర్జాదిగూడ నగర కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ నగర 25వ డివిజన్‌లో నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి శనివారం విహారిక కాలనీ, శ్రీసాయినగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఆసరా లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,.ఆసరా పింఛన్ కార్డులు అందుకున్నవారి ముఖాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. అభాగ్యులకు ఈ పథకం ఎంతోమేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ పెద్దలు, మహిళలు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గణనాథునికి నిష్ఠతో పూజలు చేయాలి

- మోకు జగన్మోహన్ రెడ్డి



**నాగారం సెప్టెంబర్3,ప్రభాతవార్త :** పార్వతి తనయుడు శ్రీ వినాయకస్వామిని నిష్ఠతో పూజలు చేస్తే ఆశీర్వాదాలు కలుగుతాయని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోకు జగన్మోహన్ రెడ్డి అన్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాగారం మున్సిపల్ పరిధిలోని 12వ.వార్డు వెంకటేశ్వరనగర్ కాలనీలో వినియక స్వామి పూజలు ఘనంగా నిర్వహించారు.కాలనీ సభ్యులు నాయకులకు శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమిరెల్లి సుధాకర్ రెడ్డి,యాదిరెడ్డి,మేడ్చల్ జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి,చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,సూర్య శేఖర్ రెడ్డి,నరేష్,సురేందర్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంబాపూర్‌లో ఘనంగా శ్రావణమాస భజన సమాప్తి




పల్లకి సేవా నిర్వహిస్తున్న భక్తులు

**పెద్దేముల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో శ్రావణమాస భజన సమాప్తిని ఘనంగా నిర్వహించారు. భజన సమాప్తి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. కందనెల్లి, జనగాం, పెద్దేముల్, మంబాపూర్ భజన మండలీల సభ్యులు శుక్రవారం తెల్లవార్లు భజన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం శ్రీ ఆంజనేయస్వామి పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రావణమాస భజన సమాప్తి సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, బిజెపి పార్టీ అధ్యక్షుడు సందీప్,భక్తులు ప్రసాద్‌గౌడ్, విజయ్, బల్లమల్లయ్య, జె.నర్సిములు, సి.నర్సిములు,శివారెడ్డి, అంజి, టి,రాములు,వై.రాములు,కె.శ్రీనివాస్, యం.రాములు, హన్మయ్య,జెట్టప్ప, జి.గోపి, బీంలు,హర్షవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లగూడ రాఘవేంద్ర కాలనీలో అన్నదానం



**శంషాబాద్ సెప్టెంబర్3,ప్రభాతవార్త :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాళ్లగూడలోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మీ శ్రీకాంత్ యాదవ్ ప్రారంభించారు.వినాయక విగ్రహం వద్ద శాస్త్రరూప్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని వినాయకుడి ఆశీస్సులు అందుకున్న అనంతరంభోజన ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు బండి శ్రీకాంత్ యాదవ్, నాగేష్ యాదవ్,జంగయ్య,బద్దం మోహన్ రెడ్డి,మాదిరెడ్డి, మామిడి అర్జున్ యాదవ్,జెర్కొని బిక్షపతి,బాల చారి,వేణుగోపాల్,రామసుబ్బయ్య,బ్రహ్మాచారి,వెంకటేష్,రవీందర్,కృష్ణ,శేఖర్ రెడ్డి,లక్ష్మణ్,రామ్మోహన్,మల్లారెడ్డి,విష్ణు చారి, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల అంబేడ్కర్ నగర్ కాలనీలోని వినాయకుడి విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం,సర్పంచ్‌లు శైలాజ ,వెంకటేశం గుప్తా,సహకారం సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి బాల్ రాజ్,మాజీ సర్పంచ్ మధుసూధన్ గుప్తా,నాయకులు యాదగిరి,వి,నర్సింలు,శ్రీనివాస్ ,ఆగ్గిరెడ్డి,బి.వికలయ్య,నత్తి కృష్ణరెడ్డి,చిల్కూరు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.
- చేవెళ్ల సెప్టెంబర్3,ప్రభాతవార్త

## నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చివేసిన మున్సిపల్ అధికారులు



కూల్చివేసిన ఇంటిని చూపిస్తున్న బాధితులు

**శంషాబాద్ సెప్టెంబర్3,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణవాడి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేశారు.తమ సొంత స్థలంలో ఇల్లు నిర్మిస్తుండగా మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా కూల్చివేయడం పట్ల భవన నిర్మాణదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.భవన నిర్మాణదారుడు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఈ స్థలాన్ని దాదాపు 20 సంవత్సరాల క్రితం తాము చట్టబద్ధంగా ఖరీదు చేశామని తెలిపారు.ఇటీవల తాము గృహ నిర్మాణ పనులు ప్రారంభించగా మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వచ్చి కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు.తమ వద్ద అన్ని సరైన డాక్యుమెంట్లు ఉన్నప్పటికి మరికొందరు నకిలీ దస్తావేజులు సృష్టించి తమను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు.మున్సిపల్ అధికారులు కూడా తమకు సమాచారం ఇవ్వకుండా నకిలీ దస్తావేజులు సృష్టించిన వారికి మద్దతు తెలుపుతున్నారని ఆరోపించారు. సమాచారం ఇవ్వకుండా కట్టడానికి కూల్చివేయడం వల్ల దాదాపు నాలుగు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ,ఏకపక్ష నిర్ణయం తీసుకొని తమకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు.ఈ విషయం మున్సిపల్ కమిషనర్ అలీ మాట్లాడుతూ...ఈ భూమి వివాదాంలో ఉన్నదని దీని పై రెండు దస్తావేజులు ఉండడంతో వివాదం న్యాయస్థానంలో నడుస్తుండగా నిర్మాణం మొదలు పెట్టారని అందుకే దీన్ని కూల్చి వేయడం జరిగిందని ఆయన వివరించారు.

## శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జనాలకు ఏర్పాట్లు



శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద అధికార యంత్రాంగం వినాయకుల నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేసిన దృశ్యం



శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా చెరువుకు బారికేట్స్ తో ప్రహరీ ఏర్పాటు చేసిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** వినాయకుల నిమజ్జన కార్యక్రమం మూడవ రోజు నుంచే శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకులను నిమజ్జనం చేసే కార్యక్రమం ప్రారంభమైంది. ఇక ఆదివారం ఐదవ రోజున శామీర్‌పేట పెద్ద చెరువుకు కొందరు వినాయకులను నిమజ్జనం కోసం పూజించి ఊరేగింపులుగా తీసుకరానున్నారు. అధికార యంత్రాంగం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండ ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట మండలంతో పాటు వివిధ మండలాల నుంచి తూంకుంట మున్సిపాల్టీ నుంచి నగర శివారులోని పలు ప్రాంతాల నుంచి కూడ శామీర్‌పేట పెద్ద చెరువుకు వినాయకులను నిమజ్జనం కోసం తీసుకరానున్నారు. ప్రతి ఏటా కూడ 3,5,7,9,11వ రోజులలో వినాయకులను సాంప్రదాయం ప్రకారం నిమజ్జనం చేయటం జరుగుతుంది. ఈ సారి కూడ చెరువు వద్ద వివిధ శాఖల అధికారులు కూడ అన్ని ఏర్పాట్లు చేశారు. చెరువు వద్ద క్రేన్లు, అగ్నిమాపకదళ వాహనం, వైద్య శిబిరం, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేశారు. చెరువు నిండటంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నీటిలోకి వెళ్లకుండ చెరువుకట్ట వద్ద భారీకేట్స్ ప్రహరీగా ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున పోలీసు బందోబస్తును కూడ ఏర్పాటు చేశారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించటం జరుగుతుంది. ఇటీవలనే జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ వచ్చి ఏర్పాట్లను పరిశీలించి వెళ్లటం జరిగిన సంగతి తెలిసిందే. వినాయకచవితి పండుగకు ముందుగానే శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో చెరువు నిండుకుండలా నీటితో ఉండి అందరిని ఆకట్టుకుంటుంది.

## విరాట్‌యూత్ గణేశ్ మండపంలో అన్నదానం



ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ విరాట్ యూత్ వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న హనుమాన్ తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని విరాట్ యూత్ వినాయకమండపం వద్ద శనివారం అన్నదానం చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విరాట్ యూత్ సభ్యులు గణనాథునికి భక్తి, శ్రద్దలతో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపం వద్ద మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. పరిసర కాలనీల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో నాయకులు గుండ్ల అంజనేయులుగౌడ్, పల్లె మధుసూధన్‌గౌడ్, ఎదుగని శ్రీరాములు, సోమసాని రమేశ్, గుండ్ల రామతీర్థ, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, లంబ పవన్‌యాదవ్, సిద్దిరాజు, సుమిత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి, రాజునాయక్, జోగిరెడ్డి, కొండాపురం నాగరాజు

**యాచారం,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శాలివాహన వినాయక మండపం వద్ద శనివారం బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రాజునాయక్, జోగిరెడ్డి, రెడ్డి నాగరాజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి అడిగిన వెంటనే సర్పంచ్ ఉదయశ్రీ స్థలాన్ని కేటాయించినట్లు నిర్వాహకులు కొండాపురం నాగరాజు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మండప ఏర్పాటుకు నిర్మాణ పనులు జరిగినట్లు గుర్తు చేశారు. సర్పంచ్ ఉదయశ్రీ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులన్ని పక్కా నిర్మాణం జరిగిందని తెలిపారు. పూజలకు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, శ్రీశైలం, యాదగిరి, వార్డు సభ్యులు దయాకర్, కొండాపురం బాలరాజు, యంజాల్ చంద్రశేఖర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో సిపిఐ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

-ఎంసిపల్లి మండల సిపిఐ కార్యదర్శి రాములుగౌడ్

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** కేశవరం గ్రామంలో సిపిఐ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్‌ను మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్ ఆవిష్కరించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో సిపిఐ మహాసభల పోస్టర్‌ను ఆయన పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలు, ఆదివారం జరిగే ప్రదర్శనలో, బహిరంగసభలో పార్టీ నాయకులు, రైతులు, కార్మికులు, పేదలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని టి.రాములుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంపల్లి యాదగిరి, బొమ్మలపల్లి వెంకటేశ, చిన్నకొంపల్లి యాదయ్య, గ్యార కిష్టయ్య, సత్తయ్య, ఎం.చంద్రయ్య, శివయ్య, గోనయ్య, తదితరులు పాల్గొన్నారు.



కేశవరం గ్రామంలో సిపిఐ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్,పాల్గొన్న నాయకులు

## ఆసరాపింఛన్ల విడుదలపై లబ్ధిదారుల హర్షం



ఫకీర్‌టెక్యాలో సిఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మండల టిఆర్ఎస్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు పవన్‌నాయక్, లబ్దిదారులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద కొత్త పింఛన్లు మంజూరు చేయడం హర్షదాయకమని మండల టిఆర్ఎస్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు వర్త్య పవన్ నాయక్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో శనివారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి లబ్దిదారులు క్షీరాభిషేకం చేశారు. ఆసరా పథకం పింఛన్ల మంజూరు కావడంలో జాప్యం జరగడంతో అర్హులైన వృద్దులు, వికలాంగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆసరా పథకం కింద లబ్దిదారులకు ప్రతినెలా ప్రభుత్వం రూ.2,116లు చొప్పున అందిస్తుందని పెండింగ్ ఫింఛన్లు మంజూరు కావడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పవన్‌నాయక్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆసరా లబ్దిదారులు జగన్, రాములు, కన్నయ్య, శంకర్, లక్ష్మి, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డికి డాక్టరేట్ పురస్కారం




గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న పూడూర్ మల్లారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామానికి చెందినఆధ్యాత్మికవేత్త సామాజిక కార్యకర్త, హరిహార నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్తమల్లారెడ్డికి తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ సెంటర్ గౌరవ్ డాక్టరేట్ పురస్కారాన్ని అందించింది. ఆయన చేసిన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందించినట్లు సెంటర్ నిర్వహకులు తెలిపారు. సెంటర్ ఫౌండర్, హై కోర్టు అడ్వకేట్ జనరల్‌మాలతి, డాక్టర్ నెల్లూరి అనందయ, స్వామి బస్వానంత చైతన్యల చేతుల మీదుగా మల్లారెడ్డిపురస్కారాన్ని అందుకున్నారు, ఈ సందర్బంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తనకు దక్కిన ఈ గౌరవాన్ని భగవంతుని కృపగా భావిస్తున్నానని తెలిపారు. సామాజిక, ఆద్యాత్మిక సేవలు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పురస్కారాన్నిఅయ్యప్ప స్వామి వారికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## జగ్గంగూడలో బాధితులకు ఆర్థిక సహాయం

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** జగ్గంగూడ గ్రామానికి చెందిన గుడిపల్లి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందటంతో మంత్రి మల్లారెడ్డి తరపున బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంను జగ్గంగూడ సర్పంచు సిహెచ్ విష్ణువర్దన్‌రెడ్డి,పలువురు నాయకులు కలిసి అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో ఆ బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు. బాధిత కుటుంబానికి సర్పంచు, పలువురు నాయకులు ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు విష్ణువర్దన్‌రెడ్డితో పాటు గ్రామ మాజీ ఎంపిటిసి డి.వీరస్వామి, వార్డుసభ్యులు అనిల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఆర్.నాగరాజు, యెల్ల మహేశ్, జింకల రమేశ్, సాయిబాబు, ఎల్ల కుమార్, సుధాకర్, చెవ్వ మహేశ్, కుమ్మరి అంజనేయులు, కుమ్మరి మహేశ్, బూస వంశీ, బుద్ది శ్రీను, దిలీప్ బోదారి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



జగ్గంగూడలో బాధితులకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచు సిహెచ్ విష్ణువర్దన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

## మమత కుటుంబానికి కోటి ఏక్స్‌గ్రేషియా ఇవ్వాలి



ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**మాడ్గుల,సెప్టెంబర్3,ప్రభాతవార్త:-** ఇటివల ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుప్రతిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మృతి చెందిన మమత కుటుంబానికి కోటిరూపాయ ఎక్స్‌గ్రేసియా మమత భర్తకు మల్లేష్‌కు ప్రభుత్వఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ వెంకటచారికి శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండ్ గౌడ్ మాట్లాడుతూ మమత మృతికి కారణం అయిన డాక్టర్‌లను విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.మమత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా భర్త మల్లేష్‌కు ప్రభ్వుత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో నర్సంపల్లి సర్పంచ్ హన్మనాయక్,యవజన కాంగ్రెస్ నాయకులు కొప్పుల శేకర్‌గౌడ్,నందీశ్వర్‌గౌడ్,గోవింద్‌గౌడ్,జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు వివేకానందయూత్ వద్ద అన్నదానం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివేకానందయూత్ సభ్యులు తెలిపారు. కాలనీలోని స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరస్వామిని ప్రతిష్టించి నిత్య పూజలు చేస్తున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్య క్రమాన్ని మాజీ సర్పంచ్- జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరి యాదవ్ విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు.

### తహసీల్దార్‌ను కలిసిన రవిందర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి

**యాచారం,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** మండల తహసీల్దార్ సుచరిత జన్మదినాన్ని పురస్కరంచుకుని శనివారం నంది వన పర్తి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డిలు తహసీల్దార్‌ను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అతి స్వల్ప కాలంలో మండల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేసి పెట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. అర్జీదారులందరికీ మేలు జరిగే విధంగా పనిచేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్‌లో మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## తొండుపల్లి బలహీన వర్గాల కాలనీలో అన్నదానం



బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ సెప్టెంబర్3,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి బలహీన వర్గాల కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కే.కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకునికి పూజలు నిర్వహించారు.మున్సిపల్ బిజెపి కార్యదర్శి కె.సురేందర్ కొత్తూరు రమేష్,తిరుపతి,ఆశిష్,బిష్వ,ఉప్పరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షా రూపాయల విలువ గల వస్తువుల పంపిణీ



పాఠశాలకు బెంచీలను పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యుడు.

**కొందుర్గు, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని మహాదేవ్ పూర్ ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన రోటరీ క్లబ్ వారు లక్షా రూపాయల విలువ గల వస్తువులను పంపిణీ చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ కమిటీ సభ్యులతో కలిసి బెంచీలను, స్టీల్ వాష్ బేషిన్లను ఆట వస్తువులను అందజేశారు. స్వచ్ఛందంగా రోటరీ క్లబ్ వారు పాఠశాలకు ఆవసరమైన వస్తువులను అందజేసినందుకు గ్రామస్థులు అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు విద్యార్థులు, ఉపాధ్యాయయులు ప్రజాప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్యాంరెడ్డి, సతీష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గోపి, సుబ్బారావు, సర్పంచి గుర్ల రాంచంద్రయ్య, ఎఎంసీ డైరెక్టర్ రాజారామేశ్వర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్

**యాచారం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం యాచారం కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే వినాయకుడికి నవరాత్రుల సందర్భంగా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారని కులమతాలకతీతంగా గణపతి నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించడం మంచి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం అభినందనీయమన్నారు. ఆది దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, విఘ్నాలను తొలగించి విజయాలను కలిగించాలని కోరారు. భక్తులకు ప్రసాదాలు, పండ్లు, ఫలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామానికి చెందిన లబ్దిదారునికి మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు. ఫకీర్‌టెక్యాకు చెందిన వి.మహేశ్ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు లక్షల రుపాయలు కాగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు సిఎం ఆర్ఎఫ్ నుంచి రూ.1,25,000లు మంజూరు కాగా శనివారం జరిగిన ఆసరా పింఛన్ల కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, మండల టిఆర్ఎస్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు వర్త్య పవన్‌నాయక్, నాయకుల చేతుల మీదుగా అందజేశారు.

## లావణ్య ఎన్‌క్లేవ్‌లో గణనాథుడికి ఘనంగా పూజలు

-కౌన్సిలర్ మాట ప్రకారమే మట్టి వినాకునికి పూజలు : నాని



**నాగారం సెప్టెంబర్3,ప్రభాతవార్త :**
మహా వినాయకస్వామిని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే సకలశుభాలు కలుగుతాయని లావణ్య ఎన్‌క్లేవ్ అధ్యక్షుడు బాలమోహన్,నాని అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ.వార్డు లావణ్య ఎన్ క్లేవ్ ప్రజలు స్థానిక కౌన్సిలర్ మాటప్రకారం మట్టి వినాయకుని ప్రతిష్టించుకోని ఘనంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని కాలనీ మహిళ సహూదరిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనిల్,తేజ,మోహన్,సందీప్, అఖిలేష్,నితిన్, కృష్ణ,వర్షిణి, పావని,అనురాధ,సునిత,జోష్నా రాణి,హేమా,మానస,వినిత,శ్రీరోజా,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మణ్

-ఏఐఎస్ఎఫ్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వం

**మేడిపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పీర్జాదిగూడ నగరానికి చెందిన పుట్ట లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గతనెల 26, 27, 28 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలో నూతన కౌన్సిల్, జాతీయ నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీర్జాదిగూడ నగరానికి చెందిన పుట్ట లక్ష్మణ్ 2007లో మదుసూధన్‌రాజ్‌తో కలిసి ఘట్‌కేసర్ మండలంలో తొలిసారిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్యను ప్రారంభించారు. నాటినుంచి నేటి వరకు విద్యార్థి సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పదవులను అధిరోహించాడు. కరోనా మెదటి, రెండవ దశల్లో ఆకలితో ఇబ్బందులు పడుతున్నవారిని ఆదుకోవడంలో తనవంతుగా సహాయసహకారాలు అందివ్వడం, విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమాలు, తనదైనశైలిలో గళం విప్పడం రాష్ట్ర నాయకత్వాన్ని ఆకర్శించాయి. రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల విద్యార్థి లోకంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## శరణం గణేశా...శరణాలయ్యా

-పోలీస్ స్టేషన్లో మట్టి వినాయకునికి పూజలు



పోలీస్ స్టేషన్లో నెలకొల్పిన మట్టి వినాయకునికి పూజలు చేస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,తదితరులు

**నందిగామ సెప్టెంబర్ 3,ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండలంలోని ఆయా గ్రామంల్లో ఉన్న మండపాల వద్ద శనివారం పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు.మండల కేంద్రమైన నందిగామ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య మాట్లాడుతూ...భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు పండుగలు అద్దం పడతాయన్నారు.పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ఆరాధించడం శ్రేయస్కరమన్నారు.జ్ఞానం,లక్షసాధన,నైతిక విలువలు,ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగ మనకు నెర్పుతుందన్నారు.అనంతరం మట్టి వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం సమీపంలో ఉన్న అంబపురం చెరువులో నిమజ్జనం చేశారు. పూజల్లో ఎస్సై ప్రవీణ్ కుమార్,ఎఎస్ఐ గోపాల్,తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**తలకొండపల్లి సెప్టెంబర్3,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన శివమ్మ (62) అనారోగ్యానికి గురై మృతి చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ జోత్యయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అదే విధంగా మృతురాలి కుటుంబాన్ని పలువురు జిల్లా,మండల నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతయ్య,ఎంపిటిసి హేమ రాజు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి,రాఘురాములు,జిల్లా దళిత నాయ కులు దేవిడ్,శేఖర్,రవి,మల్లేష్,శంకర్,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి శ్రీనివాస్ యాదవ్ పరామర్శ**

మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు కనుక వెంకటయ్య మాతృమూర్తి మరనించడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి వెంకటయ్యను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు సజ్జు పాషా,రాంపూర్ ఆలయ చైర్మన్ శ్రీశైలం యాదవ్,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ గౌడ్,వార్డు సభ్యుడు ఆంజనేయులు,నర్సింహా, విజయ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి

**తలకొండపల్లి సెప్టెంబర్3,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తుమ్మలకుంట తండాకు చెందిన ఇద్దరు గిరిజన మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ విషయంపై అఖిలపక్ష నేతల సమక్షంలో భారీ ఎత్తున మండల కేంద్రంలో రోడ్డుపై భారీ ఎత్తున ధర్నా చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్ మాట్లాడుతూ..బాధితులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఇది ప్రభుత్వ హత్య అని,రోడ్డు విస్తరణ నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదం జరిగిందని దీనికి స్థానిక ఎమ్మెల్యే, జడ్పి టిసి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.దీంతో ఎంఆర్ఓ వచ్చి అధికారులతో మాట్లాడి వెంటనే బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని ,వారం రోజుల్లో రోడ్డు విస్తరణ చేపడతామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు.

**మృత దేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే**

రోడ్డు ప్రమాదంలో కోమటికుంట తండాకు చెందిన చిలుకమ్మ,మౌనిక అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆస్పత్రికి వెళ్లి మృతదేహాలకు నివాళులర్పించి వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రంతం వ్యక్తం చేశారు.



దీక్షలో మాట్లాడుతున్న మహేష్

# రాజకీయ లబ్ధి కోసమే సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు

-బిజెపి తీరుపై ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆగ్రహం

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి 765పై గల సెంట్రల్ లైటింగ్‌ను ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ప్రవర్తించి బిజెపి నేతలు ప్రారంభించారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆరోపించారు. సెంట్రల్ లైటింగ్‌లో మరికొన్ని మిగులు పనులు ఉన్నాయని, వాటిని త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభించాలని సంబంధిత అధికారులతో తరచూ చర్చలు జరుపుతుండగా, రాజకీయ లబ్ది కోసం బిజెపి నేత తల్లోజు ఆచారి, మున్సిపల్ పాలక వర్గం హడావుడిగా లైటింగ్‌ను ప్రారంభించి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ చైర్మన్ ఛాంబర్‌లో శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాట్లాడారు. ప్రభుత్వ సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంటే ప్రజా సమస్యలను గాలికి వదిలి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తన రాజకీయ ఉనికి, లబ్ది కోసం బిజేపి అడుగడుగున అవరోధాలు సృష్టింస్తుందని ఎమ్మెల్యే గుర్కా ఆరోపించారు. సమావేశానికి నేషనల్ హైవే అధికారి శ్రీనివాస్, విద్యుత్ ఏడిఈ శ్రీనివాసులు, కమీషనర్ శ్యాంసుందర్‌ల సమక్షంలో సెంట్రల్ లైటింగ్ మిగులు పనుల గురించి విలేకరులకు వివరించారు. బిజేపి తీరును సరికాదని, ప్రోటోకాల్ ఉల్లంఘన క్రింద అసెంబ్లీలో తాను, పార్లమెంట్‌లో ఎంపి పోతుగంటి రాములు సభాహక్కుల కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఏహోదాతో తల్లోజు ఆచారి సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

పనులు ముందుకు సాగుతుందన్న విషయాన్ని బిజేపి నేతలు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం జాతీయ రహదారుల విభాగం ప్రతినిధులు విద్యుత్ శాఖకు ఇంకా అవసరమైన డిడిలు కూడా అందివ్వలేదని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పనులు పూర్తి కాని సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారన్నారు. బిజేపి తీరును ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు. స్వార్థ రాజకీయాలను ప్రక్కన పెట్టి ప్రజాభివృద్ధికి పాటుపడాని ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సూచించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్తశుద్దితో పనిచేస్తున్నామని, భవిష్యత్తులో మరింత అభివృద్ది పనులతో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో జయరాంనాయక్, కమటం వెంకటయ్య, చుక్క నిరంజన్‌గౌడ్, సురమళ్ళ సుభాష్, వడ్డెమోని శివకుమార్, చలిచీమల సతీష్, వంకేశ్వరం భీమయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం స్థానిక బుగ్గారెడ్డి గార్డెన్‌లో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ అధ్యక్షతన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్త పింఛన్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కొత్తగా మంజూరైన 1056 ఫించన్ గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... ఏ ప్రభుత్వాలు అందించలేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తుందని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం 75 రూపాయల పింఛన్ అందించడానికే ఎవరైనా చనిపోతే తప్ప వారి స్థానంలో కొత్తవి ఇచ్చేవి కావని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200 చేసింది కానీ ఒంటరి మహిళల పించన్లు, చేనేత, గౌడ పింఛన్లు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్ పథకాన్ని మన నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలో 2014 నవంబర్ 8న ఇక్కడే ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఆసరా పింఛన్ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో కొత్తగా మంజూరైన 1056 పింఛన్లతో కలిపి మొత్తం 4228 పింఛన్లు అయ్యాయయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభు



ఆసరా పింఛన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే

త్వంలో ఎన్నో గొప్ప గొప్ప సంక్షేమ పథకాలు వస్తున్నాయని, తద్వార ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన కొనియాడారు.. పుట్టే చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మన్‌నాయక్, కౌన్సిలర్లు సర్వర్‌పాష, చింటూ, ఈశ్వర్ రాజు, నడికూడ సరితాయాదగిరి, శాంతమ్మ, అగ్గనూరి విశాలవిశ్వం, ఈగ వెంకట్‌రాంరెడ్డి, చెట్ల పావనినర్సింహా, మున్సిపల్ కమీనషర్ జ్ఞానేశ్వర్, అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శనివారం షాబాద్ మండలంలో ముద్దెంగూడ, గొళ్లూర్‌గూడ గ్రామాల్లో కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్లను జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేయడంతో, బంగారు తెలంగాణగా మార్చడంలో సీఎం కేసీఆర్ కీలకపాత్ర పోషించాడన్నారు. నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు, ఆసరా పెన్షన్లు ఇస్తు నిరుపేదలకు అండగా నిలిచాడన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం లో తెలంగాణ రాష్టం నెంబర్‌వన్ అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలు స్తున్నాయన్నారు. అనంతరం మల్లారెడ్డిగూడ గేట్ నుండి ఎర్రోనిగూడ వరకు బీటీ రోడ్డును వేయించాలని ఎర్రోనిగూడ గ్రామస్థులు వారికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏలు వారికి



లబ్దిదారులకు ఆసరా పించన్లు పంపిణీ చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే

వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నర్సిం హ్మారెడ్డి, వెంకటయ్య, లింగం, నర్సింలు, రాజు, పాపిరెడ్డి, చంద్రశేఖర్ గుప్తా, సర్పంచులు కుర్వ జయమ్మసుదర్శన్, ప్రభాకర్‌రెడ్డి, పాండురం గారెడ్డి, నర్సింహ్మారెడ్డి, మల్లేష్, చంద్రశేఖర్, ఉపసర్పంచులు ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పోలీసు నౌకరి పరీక్షలో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం

-తెలంగాణ మహాసేన స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ మాసగళ్ల అరుణ్

**మొయినాబాద్ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
పోలీసు నౌకరి పరీక్షలో ఎస్సి,ఎస్టీలకు అన్యాయం జరిగిందని, దళితుల బ్రతుకులను అందకారంలోకి నెట్టడానికి ప్రభుత్వం చేసిన కుట్రాని తెలంగాణ రాష్ట్ర మహాసేన స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ మాసగళ్ల అరుణ్ ఆరోపించారు, ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో నెగిటీవ్ మార్కులతో ప్రశ్న పత్రాలు ఇవ్వటం వల్ల దళిత, గిరిజన విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని వార్త పత్రికతో మాట్లాడారు, గతంలో నిర్వహించిట్లుగానే ఎస్సై, కానిస్టేబుల్ నియామకాలను నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు మార్కుల్లో రాయితీ ఇవ్వాల్సి ఉందని తెలిపారు, ఈ పద్దతిని అమలు చేయకుండా ఒబిసీలకు 80% నుండి, 60 శాతానికి మార్కులు తగ్గించటమేంటని ప్రశ్నంచారు, అంతే కాకుండా ఎస్సి, ఎస్టీలకు వేయిటేజ్ మార్కులను 60% నుండి 40 శాతానికి తగ్గించి వేయిటేజ్ మార్కులు ఇవ్వకపోవడం ఎంటని, దీనితో దలిత గిర్జన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు, ప్రభుత్వం అవగాహణ లేకుండా పరీక్షలు నిర్వహించిందా అని ప్రశ్నించారు, అభ్యర్థులు నాలుగేండ్ల నుండి అనేక కోచింగ్ సెంటర్‌లలో తమకు ఉన్న చిన్న చిన్న ఆస్తులను తాకట్టుపెట్టి ఫీజులు కట్టి, కనీస వసతులు లేకున్న హైద్రాబాద్ నగరంలో ప్రభుత్వం పెట్టే 5 రూపాయల భోజనం చేసి ఒక పూట తిని చదువుకున్న అభ్యర్థుల పరిస్థితి ప్రభుత్వానికి పట్టకపోవటం పట్ల తీవ్ర అవేదనను వ్యక్తం చేశారు, ఇంత కష్టపడి చదువు కుంటే ప్రభుత్వ తప్పిదం వల్ల ఉద్యోగం రాకుంటే నిరుద్యోగులు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు, ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్న పత్రాన్ని అవగాహన లేని వారితో మిడిమిడి జ్ఞానంతో ప్రశ్న పత్రాలు ఇచ్చారని అన్నారు, ప్రశ్న పత్రంలో 22 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని అన్నారు, మొత్తం మేరకు ఏదో ఒక ప్రశ్న తప్పుగా ప్రింట్ అయిందంటే పర్వాలేదు కాని ఏకంగా 22 ప్రశ్నలు తప్పుగా ఇచ్చారంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థమౌతుందన్నారు, తక్షణమే ఎస్సై, కానిస్టేబుల్ ప్రక్రియలో జరిగిన తప్పిదములను సరిచేసి వాళ్లకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### నాయనమ్మను చిత్రహింసలకు గురిచేసిన నిందితుడికి రిమాండ్



పోలీసుల అదుపులో నిందితుడు గోవర్ధన్

**పెద్దేముల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**
పెన్షన్ డబ్బుల కోసం నాయనమ్మను చిత్రహింసలకు గురిచేసిన నిందితునికి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శనివారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తాండూరు రూరల్ సిఐ రాంబాబు మాట్లాడుతూ ఆగస్టు 29 మధ్యాహ్నం సమయంలో పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన సింది గోవర్ధన్ అనే వ్యక్తి నాయనమ్మ యశోద(75)ను దౌర్జన్యంగా కొట్టి, కాలుతో తన్ని పెన్షన్ డబ్బులు ఇవ్వాలని హింసించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సెప్టెంబరు 2న నరేందర్ పిర్యాదు మేరకు గోవర్ధన్‌పై 386, 324, 504, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పారిపోయిన గోవర్ధన్‌ను పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడైన జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,అటువంటి వారిపై చట్టా రిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. గోవర్ధన్‌కు రెండు పెళ్ళిళ్ళు జరిగిన ఇతడి ఆగడాలను భరించలేక భార్యలు విడిచిపెట్టిపోయినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరిగిన గోవర్ధన్‌పై ఇంటి వారు పిర్యాదు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. గోవర్ధన్ వీడియా వైరల్ కావడంతోనే ఆయన ఎటువంటి వ్యక్తిత్వం కల వ్యక్తో అర్థమవుతోందని,అటువంటి వారు కటాకటాల పాలు కావడం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో దాదాపు 20 లక్షల రూపాయలతో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖానను శనివారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ప్రజలకు మంచి ఆరోగ్యం లభించడానికి సరైన సకాలంలో వైద్యసేవలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తుందని అన్నారు. రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన అతి తొందరలోనే పూర్తి కావస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. త్వరితగతిన భవనం నిర్మాణం పూర్తి అయిన తర్వాత మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. రాజీవ్ గృహకల్ప కాలనీలోని బస్తీ దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించిన వారిలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, ఏఈ. నరేశ్ తదితరులున్నారు.



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖానను పరిశీలిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నలుగురు మహిళలు మృతి

-జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి



ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి,దండెం రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృలి చెందారని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి అన్నారు.శనివారం ఇబ్రహింపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆయన సంర్శించారు.ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మరణించడం మరికొందరు తీవ్ర అనారోగ్యానికి గురవడం చాల భాదాకరమన్నారు.ఈ మరణాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి భాధ్యత వహిస్తూ రాజినామా చేయాలని అదేవిదంగా మృతుల కుటంబానికి రూ.కోటీ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్‌గౌడ్, ఆకుల ఆనంద్,ఉదయ్‌పాల్ రెడ్డి,పండాల శంకర్ గౌడ్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్,కళ్ళెం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యను పరామర్శించిన ప్రజాప్రతినిధులు

**కడ్తాల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** బడంగ్‌పేట్ కార్పొరేటర్ పిడుగు పద్మ భర్త యాదయ్య ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు. అయన స్వస్థలం కడ్తాల్ గ్రామం కావడంతో శనివారం విషయం తెలుసుకున్న కడ్తాల్ జెడ్పీటీసీ రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభిద్దిశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, పరామర్శించి మనక్షదైర్యాని నింపారు. వారి వెంట ఎంపీటీసీ సభ్యులు ప్రియ రమేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, జానిభాయ్, ఉన్నారు.

## పోలం కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

-చేవెళ్ల పోలీసులకు బిఎస్ఎఫ్ ఉద్యోగి ఫిర్యాదు

**చేవెళ్ళ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**
మా స్వంత పోలం కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గుజరాత్‌లో పనిచేస్తున్న బోర్డర్ సెక్కురిటి ఫోర్స్‌లో పనిచేస్నున్న ఓ ఉద్యోగి చేవెళ్ల పోలీసులకు పిర్యాదు చేశారు. ఇందుకు సంబందించిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలం పల్గుట్ల గ్రామానికి చేందిన కొత్తకాపు శ్రీనివాస్ రెడ్డి గుజరాత్ సరిహద్దులో బిఎస్ఎఫ్ లో పనిచేస్తున్నారు. పల్గుట్ల గ్రామంలో పోలం ఉందని, శుక్రవారం రాత్రి మా పోలంలోకి నగరానికి చేందిన రాంరెడ్డి వచ్చి కబ్జా చేసి, దున్నిందని, మా తల్లిదండ్రులను బెదిరిస్తున్న సదురు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదుపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో పోలం దున్నుతున్నాడని, డయల్ 100కు కాల్ చేసిన చాలా సేపటికి పోలీసులు వచ్చారని, పోలీసులు ఏలాంటి చర్యతు తీసుకోవడంలేదన బాదితుడు తెలిపాడు. మా పోలంలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ, వైస్ చెర్మన్



మృతుల కుటుంబాలను పరామర్శింస్తున్న నాయకులు

**మాడ్గుల,సెప్టెంబర్03,ప్రభాతవార్త:-** గత నెల 25న ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని వైద్యం వికటించి మృతి చెందిన మమత,మౌనిక కుటుంబలను మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి,నాగర్‌కర్నూల్ వైస్‌చెర్మెన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు శనివారం పరామర్శించారు.వారి కుటుంబాలకు 10వేలు అర్థికసాయం అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణ రెడ్డిమాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.వారు పిల్లలకు తమ పాఠశాలలో చదువులకు తోడు అందింస్తామని హామీ ఇచ్చారు.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం పరంగా అదుకుంటామని నాగర్‌కర్నూర్ జిల్లా పరిషత్ వైస్ చెర్మెన్ ఠాకూర్ బాలాజీ సింగ్ అన్నారు.అనంతరం మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన లాలయ్యకు28వేలు,గిరికొత్తపల్లి చెందిన జంగయ్యకు 20వేలు,నలచెరువుకు చెందిన విజేందర్ కు 34వేలు మంజూరైన సియం సహాయక నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల వైస్‌చైర్మెన్ శంకర్‌నాయక్,మాడ్గుల ఎంపీటీసీ కొత్త పాండ్‌గౌడ్,సూదిని శ్రీనివాస్‌రెడ్డి,కొండల్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి దేవయ్య, జంగయ్య,సాయిరెడ్డి,సర్పంచ్ శ్రీకాంత్,మిద్దరాములు పాల్గొన్నారు.

## గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ఆనంద్‌నగర్ కాలనీ, కేశంపేట రోడ్డులోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గణనాథులకు ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్నిదానాల్లో కన్న అన్నదానం ఎంతో గొప్పదని ఇలాంటి వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన నిర్వహకులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గణేష్ మండపాల నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**కడ్తాల్,సెప్టెంబర్ 03, ప్రభాతవార్త,**
కడ్తాల్ పట్టణంలో శనివారం 2వ వార్డులో యువజన సంఘం నాయకులతో కలిసి పర్యటింన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అద్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్. ఇటివల అనారోగ్యంతో బాదపడుతున్న పోతగళ్ల జంగయ్యను పరామర్శించి వారి ఆరోగ్యపర్థితిని తెలుసుకోని రూ, 5000, రూపాయలను వారికి అర్థిక సహయం అందజేసారు, కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, మండల అంబేత్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిద్దిగారి దాస్, కార్యదర్శి కంబల వెంకటేష్, నాయకులు శివ, మురళి,కృష్ణ, సురేష్, అంజి, రాజేష్, ప్రశాంత్, చంద్రశేఖర్, మహేష్, తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి : కాంగ్రెస్

-కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చౌడపూర్ సెప్టెంబర్3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను, శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులకు స్వచ్ఛమైన,నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థులకు వడ్డించిన భోజనంలో పురుగులు వచ్చాయని,వంటశాలలో పరిశుభ్రత పాటించట్లేదని,నాణ్యమైన బియ్యాన్ని వడ్డించాలన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని పట్టించుకునే నాథుడే లేరన్నారు.ఆశ్రమ పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించట్లేదని, దుర్వాసనతో,దోమలతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు.కొత్తగా నిర్మించిన భవనంలో నాణ్యత లోపించి,కొద్ది పాటి వర్షానికి తరగతి గదుల్లోకి వర్షపు నీరు వస్తుందని,విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ,వాటిని త్వరగా మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు,స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్యగౌడ్,సలీం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నయ్య,శ్రీనాథ్,కర్నె శ్రీను,సతీష్, శేఖర్, పరుశురాం,చంద్రశేఖర్,రాము,నాయకులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో డిజెలకు అనుమతి లేదు

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు, 3 ప్రభాతవార్త;** వినాయక చవితి ఉత్సవాల్లో మండపాల దగ్గర, నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని ఎస్సై ఎ.రవి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టు నిబంధనల మేరకు డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోర్టు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉత్సవాల్లో ఎవరైనా డీజేలు ఉపయోగిస్తే అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న యం.క్రిష్ణంరాజు

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్,3 (ప్రభాతవార్త):** మున్సిపాలిటి పరిధిలోని గాంధీనగర్ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొద్దు పకీరప్ప కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యం. క్రిష్ణంరాజు బాధిత కుటుంబ సభ్యులకు శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సాయిప్రసన్న, దస్తప్ప, ఎర్ర దస్తప్ప, డి.వెంకటప్ప, స్వామి దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మంగళి విజయ్ మృతి

-ఐదు వేల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నం

**చేవెళ్ళ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** అనారోగ్యంతో చేవెళ్ల గ్రామానికి చేందిన మంగళి విజయ్ మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. చేవెళ్ల గ్రామంలో మంగళి పని చేస్తు ప్రతి ఒక్కరికి మృతుడు విజయ్ సుపరిచితుడు కావడంతో గ్రామంలోని ప్రతి ఒక్కరు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నిరుపేద కుంటుంబానికి చెందిన విజయ్ మృతి చెందాడంతో ప్రతి ఒక్కరు కంట తడి పెట్టారు. గత కోంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. చికిత్స చేసుకునేందుకు డబ్బులు లేక అనోరోగ్యంతో మృతి చెందాడు.మంగళి విజయ్ మృతి చేందాడన్న విషయం తెలుసుకున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం మృతుడి ఇంటికి వెళ్లి అంత్యక్రియలకు ఐదు వేలు రూపాయలను ఆర్థిక సహాయం చేసి సానుభూతి తెలిపారు. అలాగే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కూడ మృతుని ఇంటికి వెళ్లి పరమర్శించి. తాను కూడా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.మృతుడు పేద వాడు కావడంతో అతని కుటుంబ సభ్యలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆసరాతో పింఛన్‌దారుల్లో చిగురించిన ఆశలు



పీర్జాదిగూడ 24వ డివిజన్‌లో ఆసరా పింఛన్ కార్డులు పంచుతున్న కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి

**మేడిపల్లి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** ఆసరా పింఛన్ కార్డులు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ నగర 24వ డివిజన్ మారుతీ నగర్ కాలనీ పార్కులో జరిగిన కార్యక్రమంలో ఆసరా పింఛన్ కార్డుల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డితో పాటుగా స్థానిక కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసరా పింఛన్‌దారులకు పెద్దన్నగా అండగా నిలిచాడన్నారు. వికలాంగులకు రూ. 3,016, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 2,016లు అందజేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఆసరా పింఛన్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ పి. రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, సంపత్, నరేందర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ సాయి, వివిద కాలనీల అధ్యక్షులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీరాములు, వెంకటేషం, సతీష్, టీఆర్ఎస్ నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** యువత స్వయం శక్తితో ఎదగాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో సంకల్ప్ ఈ కార్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆన్‌లైన్ సర్వీస్ పాయింట్లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంకల్ప్ సిద్ధ ఈకార్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆన్‌లైన్ సర్వీస్ పాయింట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, రాములు, ప్రభాకర్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య తదితరులు ఉన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రభుత్వానిదే

-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

- కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ల కార్డులు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి



మండలంలోని కొర్రెముల జేకే ఫంక్షన్ హాలులో జరిగిన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కొర్రెముల వాసికి పింఛన్ కార్డు అందజేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్. మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల జేకే ఫంక్షన్ హాలులో శనివారం 57 సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా మంజూరైన పెన్షన్ల కార్డులను మంత్రి మల్లారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు కొత్తగా 950 పెన్షన్లు మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ పేదలకు ఆసరా పెన్షన్లతో పాటుగా రైతులకు రైతు బంధు, దళితులకు దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఎంపీడీవో వై. అరుణ, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, కె. జలజ, కె. సురేశ్, యాదయ్య, మంగమ్మ, వి. శివశంకర్, కొంతం వెంకట్ రెడ్డి, బి. గోపాల్ రెడ్డి, ఎన్. గీత, బి. రమాదేవి ఎంపీటీసీలు బొడ్డు వినోద, మలిపెద్ది వెంకట్రామి రెడ్డి, రామరావు, ఉప సర్పంచులు కందుల రాజు ముదిరాజ్, చింతకింది బాలమణి, సిహెచ్. గీత, ఎలుసాని అయిలయ్య యాదవ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు డొంకెని బిక్షపతి గౌడ్, పన్నాల కొండల్ రెడ్డి, డొంకెని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలను

# అడ్డుకుంటున్న ఎమ్మెల్యే యాదయ్య?

-చేవెళ్ళలో పుకార్లు... షికార్లు

-ఎవరినోట విన్నా అదే మాట..

-మాజీ ఎమ్మెల్యే రత్నం పుట్టిన రోజు వేడకలకు ఏర్పాట్లు పూర్తి

**చేవెళ్ళ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** చేవెళ్ల ఎమ్మెల్యే కెఎస్ రత్నం జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కాలే యాదయ్య అడ్డుకుంటున్నట్లు పుకార్లు.. షికార్లు చేస్తున్నాయి. చేవెళ్లలో ఏవరి నాటా విన్న అదే మాటి వినిపిస్తుంది. చేవెళ్ల మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు కూడ ప్రతి ఒక్కరు రత్నం జన్మదిన వేడుకలు జరుపుకునేందుకు ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉండకుండా ఎమ్మెల్యే యాదయ్య అనుచరులు కొందరు పది వేల రూపాయలు అడ్వాన్స్‌లను ఇచ్చి అన్ని ఫంక్షన్ హాల్‌లను రిజర్వు చేసుకున్నరన్న వార్త దావనంలా వ్యాపించింది. మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం జన్మదినం ఈ నెల 2వతేదిన చేసుకోవాలని, నియోజకవర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు భోజనం పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య వర్గీయులు కొందరు ఈ నెల 2వ తేదిన ఫంక్షన్ ఉందంటూ పది వేల రూపాయలను చెల్లించి బుక్ చేసుకుని ఎవరికి ఇవ్వకుడదంటూ ఊకుం జారీ చేసినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రత్నం వర్గీయులు ఈ నెల 4వ తేదిన కెజిఆర్ ఫంక్షన్ హాల్‌బుక్ చేసుకుని జన్మదిన వేడుకలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా చేవెళ్ళ పట్టణంలో ఏలాంటి ప్లేక్సిలు కూడ ఏర్పాటు చేయవద్దని, ప్లేక్సీలు ఏర్పాటు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే యాదయ్య వర్గీయులు కొందరు బేదిరించినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. ఇరువురు టిఆర్ఎస్ పార్టీలోనే కోన సాగతున్నారు. ఇరువురి మద్య పచ్చగడ్డి వెస్తే భగ్గుమంటుందన్న స్థాయిలో వర్గ విబేదాలున్నట్లు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలిసిన సంగతి. ఏది ఏమైనా ఉండని జన్మదిన వేడుకలను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్టీ టికెట్ ఎవరికి యిస్తే వారి గెలుపుకు పనిచేస్తామని చేవెళ్ల మండలంలోని నాయకులు, సర్పంచులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. టికెట్ ఎవరికి వస్తుందో వేచి చూడాల్సిందేనంటూ పలువురు గుస గుసలాడుకోవడం విచిత్రం. ఎవరు ఎన్ని అడ్డంకులు వేసిన మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అనుచరులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

-పర్యావరణాన్ని కాపాడుదాం

-బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

-మట్టి వినాయకులు ప్రతిష్టించిన నిర్వాహకులకు సన్మానం



నిర్వాహకులను సన్మానిస్తున్న బీసీ సంఘం నేతలు.

**తాండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మట్టి వినాయకులను పూజించి .. పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు కులవృత్తుల వారికి చేయూత నిచ్చేవారు ఆవుతామని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం తాండూరు పట్టణంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులను దర్శించుకొని నిర్వాహకులను సన్మానించారు. పట్టణంలోని సీసీఐ కాలనీ, సాకారుపేట్, కాళికాదేవి ఆలయం, మాణిక్ నగర్, హరిజనవాడ, వివిహెచ్ఎస్ రోడ్, అంబేద్కర్‌చౌక్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయకులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మట్టి వినాయకులను ఏర్పాటు చేసిన నిర్వాహకులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు కులవృత్తుల వారికి చేయూతనివ్వడం జరుగుతుందనే ఉద్దేశంతో గత రెండు సంవత్సరాలుగా బీసీ సంఘం ఆద్వర్యంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులకు, వినాయక మండపాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు కూడ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చాలా మంది రకరకాలుగా మట్టి వినాయకులను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. వచ్చే ఏడాది కూడ ఆదర్శంగా తీసుకొని అన్ని ప్రాంతాలలో మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, తాండూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు బస్వరాజ్, రాము ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్, మంజుల, సరేంద్ర మాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌గూడలో ఘనంగా గణేష్ పూజ

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గణేష్ చవితి నవరాత్రులను పురస్కరించుకున షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ గ్రామంలో శుక్రవారం రాత్రి వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. షాబాద్ సహకార సంఘం మాజీ చైర్మెన్ ఈదుల నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణగౌడ్, ఉపసర్పంచ్ శ్రీను, షాబాద్ మండల టీఆర్ఎస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వడ్డె జంగయ్య, తిర్మలయ్య, కృష్ణయ్య, పాపయ్య, కమ్మరి నర్సింలు, మల్లయ్య, యాదయ్య, శ్రీశైలం, వెంకటయ్య, విఠల్, సుదర్శన్, నర్సింలు, సోమశేఖర్, సత్యనారా యణ, వేణుపవన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, ఆనంద్, ఈశ్వర్, మధు, సుధాకర్, శివ ఉన్నారు.



నాగర్‌గూడలో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

## చిన్న చెరువులో పార్కుకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

-జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి



ఇబ్రహీంపట్నం చిన్న చెరువులో పార్కును పరిశీలిస్తున్న జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలోని చిన్న చెరువులో నిర్మించిన పార్కును టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅథితిగా జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చెరువులో నిర్మించిన పార్కు పూర్తిగా నీట మునిగిందని దీనికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పార్కు నిర్మాణంతో రూ.లక్షల ప్రజాధనం వృదా అయ్యిందని అదేకాకుండ ఈ పార్కుతో పక్కన ఉన్న ఇళ్లకు ముప్పు కాలుగుతొందని అన్నారు.పార్కు నిర్మాణంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలన్నారు.టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి మాట్లాడుతూ చిన్న చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో పార్కు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే అధికార దుర్వినియోగం చేస్తు ఈ పార్కు నిర్మాణానికి అండగా నిలిచారని ఆరోపించారు. పార్కు చుట్టు పక్కల ప్లాట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి సొమ్ము చేసుకోవడానికి కుట్రపన్నారని విమర్శించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్‌గౌడ్,ఆకుల ఆనంద్,ఉదయ్‌పాల్ రెడ్డి,పండాల శంకర్ గౌడ్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్,కళ్ళెం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

-మండల బిజెపి అధ్యక్షుడు వెంకటయ్య



**శంషాబాద్ సెప్టెంబర్3,ప్రభాతవార్త :** తమ న్యాయమైన హక్కుల సాధన కోసం గత 40 రోజులుగా పోరాటం చేస్తున్న వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు పెద్దతుప్పర గ్రామ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెవిన్యూ విభాగంలో అతి ముఖ్యమైన వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 45 రోజులకు చేరిన సందర్భంగా చిటికెల వెంకటయ్య దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వీఆర్ఎలు సమయం సందర్భం లేకుండా 24గంటలు ఆన్ డ్యూటీలో ఉంటారని గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన ముందుగా వారినే పిలవాల్సి వస్తుందని అలాంటి వారికి నెలకు జీతాలు ఇస్తే తప్పేమీ లేదని అన్నారు.పోరాటి సాధించుకున్న తెలంగాణలో న్యాయమైన డిమాండ్ల కోసం 40రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని దీని కోసమే నా మనం తెలంగాణ సాధించుకున్నదని వెంకటయ్య ప్రశ్నించారు.వీఆర్ఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదని ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన అన్ని సౌకర్యాలు అందజేయాలని డిమాండ్ చేశారు.అందరి పట్ల ఉదారంగా వ్యవహరించే కెసిఆర్ విఆర్ఏలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీఆర్ఏల పోరాటానికి మద్దతుగా తాము కూడా నిరాహార దీక్షలో పాల్గొంటామని అన్నారు.





